# బాకీ

## కంభమ్మెట్టి వెంకటేశ్వరరావు



ఈ సారైనా గట్టిగా అడగాలనుకునే బయలుదేరాడు రాఘవరావు పంతులింటికి. ప్రతీసారి ఇలా అనుకొని బయలుదేరడం క్రొత్త కాదు. మూడునెల్నుండి చేస్తున్న ప్రయత్నమిది. ఒకలా అనుకుని అక్కడికెళ్లేసరికి ఆ పని మరచిపోయి మరోలా తిరిగి రావడం అలవాటైంది రాఘవరావుకు. ఇంతకీ రాఘవరావు పంతులింటికి అలా అనుకుని బయలుదేరడానికి కారణం... ఐదునెలల క్రితం పంతులు అర్జంటుగా అవసరమొచ్చి పడిందని రాఘవరావు దగ్గర వెయ్యిరూపాయలు అప్పు తీసుకున్నాడు, రెండు నెలల్లో సర్దుతానని చెప్పి

పంతులు పెట్టిన గడువు పూర్తైంది. ఈవేళో, రేపో ఇస్తాడనుకుని రోజూ వెళ్లేరాడు రాఘవరావు. వెళ్ళిన ప్రతీసారి ఏ పని మీద వెళ్లేవాడో అది మరచిపోయి రావడానికి కూడా కారణం ఉంది.

రాఘవరావు, పంతులు మంచి స్నేహితులు. పంతులి అసలు పేరు రామశర్మ. రాఘవరావుకు మాత్రం మొదటి నుండీ పంతులూ అని పిలవడం అలవాటు. ఆరవతరగతి చదువుతున్నప్పటి నుండి మొదలైన వారి స్నేహం జీవితాలలో స్థిరపడిన తరువాత కూడా విడువలేదు. రాఘవరావు మునిసిపల్ ఆఫీసులో క్లర్కుగా జీవితం ప్రారంభిస్తే, పంతులు వచ్చిరాని, వచ్చినా చాలీచాలని జీతంతో బడి పంతులు గిరిలో స్థిరపడ్డాడు.

వారిద్దరి స్నేహం వారసత్వానికి వచ్చింది. వాళ్లిద్దరి భార్యాపిల్లలు కూడా కలసి మెలసి తిరిగేవారు. రాఘవరావింట్లో మంచి జరిగినా, చెడు జరిగినా అక్కడుండేవాడు పంతులు. పంతులు ఏ శుభకార్యం తలపెట్టినా ముందుండేవాడు రాఘవరావు.

మొదటి నుండీ పంతులు నీరసం మనిషి. ఈ మధ్యే బడిపంతులుగా రిటైరయి గుండె జబ్బు సంపాదించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకొంటున్నాడు. తరువాత కొద్దిరోజులకు రాఘవరావు కూడా రిటైరయ్యాడు. కసరత్తు శరీరం కావడంవలన అప్పుడప్పుడు దగ్గు, జ్వరం మొదలైనవి చిన్న చిన్నవి తప్ప పెద్ద జబ్బులేవీ వచ్చేవి కావు రాఘవరావుకు. ప్రతీరోజూ సాయంత్రం రాఘవరావు మనవడినో, మనవరాలినో తోడు తీసుకుని పంతులింటికి వెళ్ళి అక్కడ నుండి పార్కుకెళ్లేవారు.

రాఘవరావంటె పంతులింట్లో అందరికీ అభిమానమే. వెళ్లగానే ఆప్యాయంగా పలుకరించి కాఫీయో, మజ్జిగో ఇచ్చి కుశలమడుగుతుంది పంతులి భార్య. బాబాయ్ గారొచ్చారంటూ సంబరపడి పోతారు పిల్లలు. ఒకరోజు కనబడకపోతే 'నిన్నంతా రాలేదు మీరు. ఈ వేళ కూడా మీరు రావడం ఇంకో

అరగంట ఆలస్యమైతే నాన్నగారు మీ ఇంటి కొచ్చేసేవారే' అని చెప్పేవారు.

ఒకరిపట్ల ఒకరికి గల ప్రేమాభిమానాలు ఇంతా అంతా కాదు.

పంతులింటికి రోజూ వెళ్లడం రాఘవరావుకు అలవాటైనా ఈ మధ్య వెళ్ళే ఉద్దేశ్యంలో మార్పు వచ్చింది. అంతకు ముందు వాడెలా ఉన్నాడోనని చూడ్డానికి వెళ్లేవాడు. కానీ, పంతులు చేబదులుగ వెయ్యిరూపాయలు తీసుకున్నప్పుడు రెండు నెలల్లో ఇస్తాననడం, ఆ రెండు నెలలూ మరో మూడు నెలలు గడవడం జరిగాయి. వెళ్లిన ప్రతిసారీ ఈ రోజు పంతులిస్తాడను కునేవాడు. పంతులు డబ్బు ప్రసక్తి ఎత్తేవాడు కాదు. కొన్నిరోజులకు రాఘవరావు గట్టిగా నిర్ణయించుకున్నాడు అడిగేద్దామని. కానీ అక్కడకెళ్లేసరికి అడగలేకపోయేవాడు. ఆ యింట్లో చూపించే అభిమానానికి కట్టుబడి నోరు మెదిపేవాడు కాదు.

పంతులు పరిస్థితి అంతా తెలుసు కాబట్టి గట్టిగా అడగలేక పోతున్నాడు. పెద్దబ్బాయి చిన్న ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని నెమ్మదిగా నెట్టుకొస్తున్నాడు. రెండో కొడుకు జులాయి వెధవ. మెకానిక్ షాపులో పని చేసి సంపాదించినా నాలుగు రూపాయలూ ఇంటికి ఇవ్వడు సరికదా సినిమాలు, సిగరెట్లని ఫ్రెండ్స్‌తో తిరిగి ఖర్చు చేసేస్తాడు. అందుకే రాఘవరావు పంతులును డబ్బివ్వమని అడగలేకపోతున్నాడు. అయితే మనసులో ఒక ప్రక్క పీకేస్తోంది అసలు డబ్బు ఇస్తాడో, ఇవ్వడోనని.

డబ్బు...మనిషిని మనిషిని వేరు చేస్తుంది. మనిషిలోని మానవత్వాన్ని ముసుగులా కప్పేస్తుంది. మనిషిలోని మంచితనాన్ని మంట గలుపుతుంది. స్నేహితులిద్దరి మధ్య డబ్బు చోటు చేసుకుంటె కొన్ని కొన్ని సమయాల్లో వారి స్నేహాన్ని దూరం చేస్తుంది. పైకి మామూలుగా మాట్లాడుతున్నా మనసులో ముద్రించుకుపోయిన డబ్బు సమస్య మనస్ఫూర్తిగా మాట్లాడనివ్వదు.

అలాగే అయింది రాఘవరావు పరిస్థితి.

ఆ రోజు రాఘవరావు మామూలుగా పంతులింటికి బయలుదేరాడు.

గుమ్మం దగ్గర కెళ్లిన రాఘవరావుకు లోపలనుండి వినబడుతున్న పంతుల మాటల్లో తన పేరు ప్రస్తావన రావడంతో ఆగిపోయాడు.

"మాధవా ... రాఘవ బాబాయ్ దగ్గర వెయ్యిరూపాయలు అప్పు తీసుకొని ఐదు నెలలైంది. ఇంకా ఇవ్వలేకపోతున్నాను. వాడు నాకు ప్రాణం ఇమ్మన్నా ఇస్తాడు. అయినా వెయ్యిరూపాయలంటే మాటలా! వాడికీ అవసరముంటుంది. నువ్వెలాగైనా ఈ నెలలో సర్దియ్యి. ప్రతిసారీ నా రాఘవ వచ్చినప్పుడు ముఖం చూపించలేకపోతున్నాను. రాఘవ గట్టిగా అడగలేడు. వాడికసలు నా కిచ్చిన డబ్బు మాటే గుర్తుండదు. అంత ప్రేమ నే ఎంటె"

పంతులు మాటలవి.

"నాన్నగారూ ... నాకు మాత్రం తెలియదా? రాఘవ బాబాయ్ గారికి ఎప్పటి కప్పుడు డబ్బిద్దామనుకుంటె ఏదో ఖర్చు తగులుతోంది. ఈ సారి ఆఫీసులో లోను పెట్టి బాబాయ్ గారికిచ్చేద్దాం" కొడుకు తండ్రిని ఓదారుస్తున్నాడు.

"మాధవా ... ముందు మీ నాన్నగారికి డాక్టరుగారు వ్రాసిచ్చిన మందులు తీసుకురా. సమయానికి చేతిలో డబ్బు లేకుండాపోయింది. ప్రక్కింటి వనజమ్మ నడిగితే వందరూపాయ లిచ్చింది. ముందివితీసుకొని బజారుకెళ్ళిరా."

పంతులు భార్య వెక్కిళ్లమధ్య మాట్లాడు తోంది.

### తిండి ఎక్కువైతే జబ్బులు!

జర్మను ప్రజల ఆహారపు టల వాట్లలో మార్పు కన్పిస్తున్నది. శాకాహారులు నాల్గింట మూడొంతులు ఎక్కువ ఆహారాన్ని తీసుకుంటున్నారు. మాంసాహారులు, వంద సంవత్సరాల నాటి ఆహారపు టలవాట్లతో పోల్చి చూస్తే, నాలుగురెట్లు ఆహారాన్ని ఎక్కువగా తీసుకుంటున్నారు. ప్రజలు ఎక్కువ ఆహారం తీసుకొనడం దేశ సౌభాగ్యానికి గుర్తు. అయితే దీనివలన గుండె జబ్బులు, కాన్సరు, చక్కెర వ్యాధి ఎక్కువగా ప్రబలుతున్నాయి. ప్రజలు ఆహారం తక్కువగా తీసుకున్న రోజుల్లో ఈ వ్యాధులు చాలా తక్కువగా ఉండేవని న్యూ ఉల్మ్‌లో జరిగిన సమావేశంలో తెలియచేశారు.

మరిక నిలబడలేకపోయాడు రాఘవరావు. గబ గబ లోపలకెళ్ళాడు.

పంతులు మంచం చుట్టూ భార్యా పిల్లలున్నారు.

"పంతులూ...ఏంటయిందిరా"

గాభరాగా అడిగాడు.

రాఘవరావుని చూపి చిన్నగా నవ్వేడు పంతులు.

"ఒరేయ్ రాఘవా ... మధ్యాహ్నం మళ్లీ గుండెనొప్పి వచ్చిందిరా. పిల్లలు ఖంగారు పడుతున్నారు. నేను చచ్చిపోయినా నా కుటుంబాన్ని ఒక కంట కనిపెట్టడానికి నువ్వున్నావు. అదేరా నా ధైర్యం. అందుకే చావడానికి కూడా భయపడడంలేదు."

పంతులు మాటలకు రాఘవరావు కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

ఏం మాట్లాడాలో అర్థం కాలేదు రాఘవరావుకు.

రాఘవరావు సూటిగా పంతులు వైపు చూడలేకపోయాడు.

"ఒరేయ్.. నన్ను క్షమించరా ... వెయ్యి రూపాయలు కోసం ఈ ఐదు నెలలూ స్వార్థంతో నీ దగ్గరకు వచ్చేవాడినే కాని మనస్ఫూర్తిగా రాలేకపోయాను. నీతో మాట్లాడిన ఈ ఐదు నెలలూ నీ మాటల్లో డబ్బు ప్రస్తావన వస్తుందేమోనని ఎదురు చూసానేగానీ నీ బాధలను అర్థం చేసుకోలేక పోయాను. ఇందాక నువ్వన్న మాటలకు నేను అర్హుడిని కానురా ... నీవు నాకు మాటికి మారుపాళ్ళు స్నేహ మాధుర్యాన్ని అందించావు. నేను మాత్రం వెయ్యిరూపాయలు కోసం ఇన్నాళ్లు మన స్నేహ అమృత కలశంలో ఒక్క స్వార్థం బిందువు కలిపి కలుషితం చేసాను. నువ్వు నాకు వెయ్యి రూపాయలే బాకీ. కాని నేను అమూల్యమైన స్నేహాన్ని అందివ్వడంలో నీకు చాలా బాకీ పడి పోయాను. ఈ బాకీ ఎలా తీర్చగలనురా నేను."

అనుకున్నాడు రాఘవరావు మనసులో బాధగా.

అంతే...

మాధవను బయటకు తీసుకొచ్చి ఇంటికెళ్ళి రెండొందల రూపాయలు జేబులో వేసుకుని మందులషాపు కెళ్ళాడు రాఘవరావు ... పంతులుకు మందులు కొనడానికి